# IQAC - EPTRI (2022 - 2023)

## పరిశోధన శిక్షణలలో సహకారానికి సిటీ కళాశాల ఈపీటీఆర్ఐల మధ్య ఒప్పందం



**నవతెలంగాణ-ధూల్‌పేట్**

పరిశోధన, శిక్షణ, విద్యార్థి, అధ్యాపకుల సామర్థ్యాల పెంపుదల వంటి విషయాల్లో కలసి పని చేయటానికి అంగీకరిస్తూ, పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధనా సంస్థ (ఇపిటిఆర్ఐ), ప్రభుత్వ సిటీ కళాశాలతో ఒప్పందంపై సంతకం చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం అవసరమైన శిక్షణ, కన్సల్టెన్సీ, అనువర్తిత పరిశోధన సేవలు, న్యాయ సహాయాన్ని అందిస్తున్న ఇపిటిఆర్ఐ, తమ సంస్థలో నిర్వహించిన ఒక సమావేశంలో సంస్థ డైరెక్టర్ జనరల్ ఐఏయస్ వాణి ప్రసాద్, సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.బాలభాస్కర్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. రసాయన, భౌతిక, భూగర్భ, భూగోళ, వృక్ష, జంతుశాస్త్రాలు, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ రంగాల్లో పరిశోధన, విశ్లేషణ తదితర అంశాలపై పరస్పర అవసరాల గుర్తింపు, కళాశాలకు చెందిన అర్హత గల ఆచార్యులతో కలసి వివిధ అంశాలపై చర్చించారు. సంస్థ నిపుణుల పరిశోధన, ఆదాయ భాగస్వామ్య ప్రాతిపదికన పరస్పర ఆసక్తితో కూడిన శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సాంకేతిక, శాస్త్రీయ ప్రచురణల మార్పిడి, విద్యార్థుల క్షేత్ర సందర్శన, ఉపన్యాసాలు, ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌లు, సమావేశాలు, వర్క్‌షాప్‌లు నిర్వహణ వంటి అనేక అంశాలపై ఈ రెండు సంస్థలు కలసి పని చేస్తాయి. ఈ పరస్పర సహకారంతో నిర్వహించే కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత, భవిష్యత్ కార్యాచరణకు అవసరమైన అవగాహన పెరుగుతుందని ఇరు సంస్థల అధికారులు అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో సిటీ కళాశాల నుంచి డాక్టర్.కె.పర్వతాలు, డాక్టర్.జె.నీరజ, ఇపిటిఆర్ఐ నుంచి డాక్టర్ శేష శ్రీనివాస్, డాక్టర్ స్వరాజ్, డాక్టర్ సునీల, డాక్టర్ దీప్తి పాల్గొన్నారు.

Date: 10/01/2023, Edition: HYDERABAD, Page: 1
Source : https://epaper.navatelangana.com/

సాక్షి

రించారు. బస్తీలు, మురికివాడల్లో ప్రత్యేకంగా పలు అండగా ఉందన్నారు.

## సిటీ కళాశాల ఇపీటీఆర్ఐల మధ్య ఒప్పందం



**ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న వాణిప్రసాద్, బాల భాస్కర్**

**చార్మినార్:** పరిశోధన, శిక్షణ, విద్యార్థి, అధ్యాపకుల సామర్థ్యాల పెంపుదల వంటి విషయాల్లో కలిసి పని చేయడానికి అంగీకరిస్తూ పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధన సంస్థ (ఇపీటీఆర్ఐ), ప్రభుత్వ సిటీ కళాశాలతో ఒక ఒప్పందంపై సంతకం చేసింది. పర్యావరణ పరిరక్షణకు అవసరమైన శిక్షణ, కన్సల్టెన్సీ, అనువర్తిత పరిశోధన సేవలు, న్యాయ సహాయాన్ని అందిస్తున్న ఇపీటీఆర్ఐ తమ సంస్థలో నిర్వహించిన ఒక సమావేశంలో సంస్థ డైరెక్టర్ జనరల్ వాణిప్రసాద్, సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. రసాయన, భౌతిక, భూగర్భ, భూగోళ, వృక్ష, జంతు శాస్త్రాలు, బయోటెక్నాలజీ, మైక్రోబయోలజీ రంగాల్లో పరిశోధన, విశ్లేషణ తదితర అంశాలపై పరస్పర అవసరాల గుర్తింపు, కళాశాలకు చెందిన అర్హత కలిగిన ఆచార్యులతో కలిసి వివిధ అంశాలపై సంస్థ నిపుణుల పరిశోధన, ఆదాయ భాగస్వామ్య ప్రాతిపదికన పరస్పర ఆసక్తితో కూడిన శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సాంకేతిక, శాస్త్రీయ ప్రచురణల మార్పిడి, విద్యార్థుల క్షేత్ర సందర్శన, ఉపన్యాసాలు, ఓరియెంటేషన్ ప్రోగ్రామ్‌లు, సమావేశాలు, వర్క్‌షాపుల నిర్వాహణ వంటి అనేక అంశాలపై రెండు సంస్థలు కలిసి పని చే స్తాయి. ఈ పరస్పర సహకారంతో నిర్వహించే కార్యక్రమాలతో విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత, భవిష్యత్ కార్యాచరణకు అవసరమైన అవగాహన పెరుగుతుందని ఇరు సంస్థల అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిటీ కళాశాల నుంచి డాక్టర్ పర్వతాలు, డాక్టర్ నీరజా, ఇపీటీఆర్ఐ నుంచి డాక్టర్ శేష శ్రీనివాస్, డాక్టర్ స్వరాజ్, డాక్టర్ సుశీల, డాక్టర్ దీప్తి పాల్గొన్నారు.

Date: 10/01/2023, Edition: Hyderabad(Charminar), Page: 9
Source : https://epaper.sakshi.com/

నమస్తే తెలంగాణ మంగళవారం 10 జనవరి 2023 నాంపల్లి / కార్వాన్ / చార్మినా

## విద్యార్థుల పరిశోధనలకు సహకారం

### ఈపీటీఆర్ఐతో సిటీ కాలేజీ ఒప్పందం



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఈపీటీఆర్ఐ డైరెక్టర్ జనరల్ వాణిప్రసాద్, ప్రిన్సిపాల్ బాలభాస్కర్

చార్మినార్, జనవరి 9 : విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా పరిశోధనలను నిర్వహించే వ్యవస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్నామని సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ తెలిపారు. సోమవారం సిటీ కాలేజీతో సహకారానికి ఈపీటీఆర్ఐతో ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..విద్యార్థులు, అధ్యాపకుల సామర్థ్యాల పెంపుదల విషయాలో పని చేయడానికి ఈపీటీఆర్ఐ కంపెనీ అంగీకరించిందన్నారు. పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధనా సంస్థ కాలేజీతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు అవసరమైన శిక్షణ కన్సల్టెన్సీ, అనువర్తిత పరిశోధన సేవలు, న్యాయ సహాయాన్ని అందిస్తుందన్నారు. సమావేశంలో సంస్థ డైరెక్టర్ జనరల్ వాణి ప్రసాద్, సిటీ కాలేజీ ప్రిన్సిపాల్‌తో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. రసాయన, భౌతిక, భూగర్భ, భూగోళ, వృక్ష, జంతుశాస్త్రాలు, బయోటెక్నాలజీ రంగాల్లో పరిశోధన, విశ్లేషణ అంశాలపై కలిసి పని చేయనున్నామని తెలిపారు. దీంతో విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణపై బాధ్యత, భవిష్యత్ కార్యచరణకు అవసరమైన అవగాహన పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిటీ కాలేజీ అధ్యాపకులు పర్వతాలు, నీరజ, ఈపీటీఆర్ఐ సభ్యులు డాక్టర్ శేష శ్రీనివాస్, స్వరాజ్, సునీల, దీప్తి పాల్గొన్నారు.